18-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - విచార సాగర మంథనం చేసి ఎటువంటి ఒక టాపిక్ ను తీయండి అంటే అన్ని స్థానాలలో ఒకే టాపిక్ పై భాషణ జరగాలి, ఇదే మీ ఐక్యత"

ప్రశ్న:- ఏ కృషి చేస్తూ-చేస్తూ పిల్లలైన మీరు పాస్ విత్ ఆనర్ గా అవ్వగలరు?

జవాబు:- కర్మబంధనాల నుండి అతీతంగా అవ్వండి. ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు ఆత్మా సోదరునిగా భావిస్తూ సోదరుడినే చూడండి. తండ్రి ద్వారా వినేటప్పుడు కూడా తండ్రిని భృకుటిలో చూడండి. సోదర దృష్టితో ఆ స్నేహం మరియు సంబంధం పక్కా అయిపోతుంది. ఇదే కష్టమైన విషయం, దీని ద్వారానే పాస్ విత్ ఆనర్లుగా అవుతారు. ఉన్నత పదవిని పొందే పిల్లలు ఈ పురుషార్థాన్ని తప్పకుండా చేస్తారు.

ఓం శాంతి. మధురాతి మధురమైన పిల్లలకు - ఇది మృత్యులోకమని, ఇది కాకుండా అమరలోకం కూడా ఉందని అర్థం చేయించడం జరిగింది. శంకరుడు పార్వతికి అమరకథను వినిపించినట్లుగా భక్తి మార్గంలో చూపిస్తారు. అమరలోకంలోకి మీరు వెళ్తారు. శంకరుడు కథనేమీ వినిపించరు. కథను వినిపించే జ్ఞానసాగరుడు ఒక్క తండ్రే. కథను వినిపించేందుకు శంకరుడు జ్ఞానసాగరుడేమీ కాదు. ఇటువంటి విషయాలపై పిల్లలైన మీరు అర్థం చేయించాలి. మృత్యువుపై విజయాన్ని ఎలా పొందడం జరుగుతుంది? ఈ జ్ఞానమేదైతే ఉందో ఇదే అమరులుగా చేస్తుంది, దీని ద్వారా ఆయుష్షు పెరుగుతుంది, అక్కడ మృత్యువు అనేది ఉండదు. ఇక్కడ మీరు పంచ వికారాలపై అనగా రావణునిపై విజయాన్ని పొందడం ద్వారా రామరాజ్యానికి అనగా అమరలోకానికి యజమానులుగా అవుతారు. మృత్యులోకంలో రావణరాజ్యం ఉంది, అమరలోకంలో రామరాజ్యం ఉంది. దేవతలను ఎప్పుడూ మృత్యువు కబళించదు. అక్కడ మృత్యువు యొక్క యమదూతలు ఉండరు. కావున - మనుష్యులు మృత్యువుపై విజయాన్ని ఎలా పొందగలరు అన్న టాపిక్ కూడా చాలా బాగుంది. ఇవన్నీ జ్ఞానపు విషయాలు. భారత్ అమరలోకంగా ఉండేది, ఆయుష్షు ఎంత ఎక్కువగా ఉండేది. సర్పం ఉదాహరణ కూడా సత్యయుగం కొరకే ఉంది. ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటారు, దీనిని అనంతమైన వైరాగ్యము అని అంటారు. మొత్తం ప్రపంచం యొక్క వినాశనము జరగనున్నదని తెలుసు. ఈ పాత శరీరాన్ని కూడా వదలాలి, ఇది 84 జన్మల పాత వస్త్రము. అమరలోకంలో ఇలా జరగదు. అక్కడేమో - ఇప్పుడు శరీరం పెద్దగా అయ్యింది, శిథిలావస్థకు చేరుకుంది, దీనిని వదిలి కొత్త శరీరాన్ని తీసుకుంటాము అని భావిస్తారు. మళ్ళీ వారికి సాక్షాత్కారం కూడా జరుగుతుంది, అర్థం చేసుకోవడాన్నే సాక్షాత్కారము అని అంటారు. ఇప్పుడు మా కొత్త శరీరము తయారయ్యింది, పాతదానిని ఇక వదిలివేయాలి. అక్కడ కూడా అలాగే జరుగుతుంది. దానిని అమరలోకము అని అంటారు, అక్కడికి మృత్యువు అనేది రాదు. సమయం వచ్చినప్పుడు తమకు తామే శరీరాన్ని వదిలిపేస్తారు. తాబేలు ఉదాహరణ కూడా ఇక్కడిదే. పనిచేసి మళ్ళీ అంతర్ముఖీగా అయిపోతుంది. ఈ సమయంలోని ఉదాహరణలను మళ్ళీ భక్తి మార్గంలో కాపీ చేస్తారు, కానీ కేవలం నామమాత్రంగానే చేస్తారు. ఏమీ అర్థం చేసుకోరు. ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు - భక్తి మార్గంలో రాఖీ ఉత్సవము, దసరా, దీపావళి, హోలీ మొదలైనవన్నీ ఏవైతే కొనసాగుతూ వచ్చాయో, అవన్నీ ఈ సమయానికి చెందినవే. కావున ఈ విషయాలు సత్యయుగంలో ఉండవు. ఇటువంటి టాపిక్ లను వ్రాయండి - మనుష్యులు మృత్యువుపై విజయాన్ని ఎలా పొందగలరు? మృత్యులోకం నుండి అమరలోకంలోకి ఎలా వెళ్ళగలరు? ఇటువంటి విషయాలను అర్థం చేయించేందుకు మొదట వ్రాయవలసి ఉంటుంది. ఏ విధంగా - ఈరోజు ఫలానా నాటకము ఉంది అని నాటకంలోని కథలను వ్రాస్తారు కదా. అలాగే మీ వద్ద కూడా పాయింట్ల లిస్టు ఉండాలి, ఈరోజు ఈ టాపిక్పై అర్థం చేయించడం జరుగుతుంది - రావణ రాజ్యం నుండి దైవీ రాజ్యంలోకి ఎలా వెళ్ళగలరు? వివరణ అయితే ఒక్కటే ఉంది కానీ భిన్న-భిన్న టాపిక్ లను వినడం ద్వారా - అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వం లభిస్తుంది అన్న సంతోషం ఉంటుంది. ఏ విధంగా సన్యాసుల గురించి వార్తాపత్రికలలో పడుతుంది కదా - ఈరోజు 125వ యజ్ఞాన్ని రచించారు, అందులో ఈ-ఈ విషయాలను వినిపిస్తారు అని. ఇక్కడైతే తండ్రి అంటారు - నేను ఒక్కసారి మాత్రమే యజ్ఞాన్ని రచిస్తాను, అందులో మొత్తం పాత ప్రపంచమంతా స్వాహా అయిపోతుంది. వారు ఎన్నో యజ్ఞాలను రచిస్తారు. ఊరేగింపులు మొదలైనవి చేస్తారు. ఇక్కడైతే మీకు తెలుసు - ఇది రుద్రుడైన శివబాబా యొక్క ఒకే ఒక్క యజ్ఞము, ఇందులో మొత్తం పాత ప్రపంచమంతా స్వాహా అయిపోతుంది, కొత్త ప్రపంచ స్థాపన జరుగుతుంది, మళ్ళీ మీరు వెళ్ళి దేవతలుగా అవుతారు. ఈ విషయాలను కూడా తండ్రి మీకు అర్థం చేయిస్తారు. రచయిత అయిన తండ్రే వచ్చి తమ గురించి మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానమంతటినీ ఇస్తారు మరియు రాజయోగాన్ని కూడా నేర్పిస్తారు. సత్యయుగములో పవిత్రమైన దేవతలు ఉంటారు. వారు రాజ్యం కూడా చేస్తారు. దానిని ఆది సనాతన

దేవీ-దేవతా ధర్మము అని అంటారు. ఈ టాపిక్ లను కూడా మీరు ఉపయోగించవచ్చు - ఆది సనాతన సత్యయుగ దేవీ-దేవతా ధర్మ స్థాపన ఎలా జరుగుతుంది, విశ్వంలో శాంతి ఎలా స్థాపన అవుతుంది అనేది వచ్చి అర్థం చేసుకోండి. పరమపిత పరమాత్మ తప్ప విశ్వంలో శాంతి స్థాపన చేసేందుకు సలహాను ఇంకెవరూ ఇవ్వలేరు. సలహా ఇచ్చేవారికి ప్రైజ్ లభిస్తుంది. విశ్వంలో శాంతి స్థాపన చేసేందుకు ప్రైజ్ ఎలా ఇస్తారు మరియు ఎవరు ఇస్తారు అన్నది కూడా ఒక టాపిక్. ఈ విధంగా విచార సాగర మథనం చేసి టాపిక్లను తీయాలి. అన్నిచోట్లా ఒకే టాపిక్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలి, తద్వారా అందరికీ సంబంధం ఉంటుంది. ఇటువంటి లిస్టును తయారుచేసి ముందే అందరికీ సూచనను ఇవ్వాలి. మళ్ళీ ఢిల్లీకి సమాచారం రావాలి. అన్నిచోట్లా ఈ విధంగా భాషణ జరిగిందని అందరికీ తెలియాలి, దీనినే ఐక్యత అని అంటారు. మొత్తం ప్రపంచమంతటిలో ఐకమత్యం లేదు. రామరాజ్యం గురించి - ఆవు, పులి కలిసి నీళ్ళు తాగుతాయి అన్న గాయనముంది. త్రేతాయుగంలోనే ఇటువంటి గాయనముంటే మరి సత్యయుగంలో ఏమి ఉండదు! ఇకపోతే శాస్త్రాలలోనైతే అనేక కథలను వ్రాసేసారు. మీరైతే తండ్రి నుండి ఒకే కథను వింటారు. ప్రపంచంలో లెక్కలేనన్ని కథలను తయారుచేస్తూ ఉంటారు. ద్వాపరయుగం నుండి కలియుగం వరకు ఏయే శాస్త్రాలు మొదలైనవి నడుస్తాయో, అవేవీ అక్కడ ఉండవు. భక్తి మార్గపు విషయాలన్నీ పూర్తయిపోతాయి. ఇక్కడ మీరేదైతే చూస్తారో, అదంతా అసురత్వమే. దానిని చూస్తూ కూడా చూడకండి, వింటూ కూడా వినకండి. ఇప్పుడు తండ్రి ఏదైతే అర్థం చేయిస్తారో అదే బుద్ధిలో ఉంచుకోండి.

సంగమయుగ బ్రాహ్మణులమైన మనం ఎంత ఉన్నతమైనవారము! దేవతల కన్నా ఉన్నతమైనవారము. ఈ సమయంలో మనం ఈశ్వరీయ సంతానము. నెమ్మది-నెమ్మదిగా వృద్ధి చెందుతూ ఉంటాము. ఇది ఎంత సహజమైన విషయము కానీ ఇది ఎవరి బుద్ధిలోకి రాదు. మనం ఈశ్వరీయ సంతానము కావున తప్పకుండా స్వర్గాధిపతులుగా ఉండాలి ఎందుకంటే ఆ తండ్రి స్వర్గాన్ని స్థాపన చేస్తారు. కోట్లాది సంవత్సరాలు అని చెప్పడం వలన ఏ విషయమూ గుర్తుండదు. తండ్రి వచ్చి గుర్తు చేయిస్తారు, ఇదైతే 5,000 సంవత్సరాల విషయము. మీరు దేవీ-దేవతలుగా ఉండేవారు. ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని అదే విధముగా తయారుచేస్తారు. సమ్ముఖంలో వినడం ద్వారా ఎంత సంతోషము మరియు రిఫ్రెష్మెంట్ కలుగుతుంది. తెలివైన, వివేకవంతులైన పిల్లలు ఎవరైతే ఉంటారో వారి బుద్ధిలోకి ఏమని వస్తుందంటే - మనం తండ్రి నుండి వారసత్వాన్ని అయితే తప్పకుండా తీసుకోవాలి. తండ్రి కొత్త ప్రపంచాన్ని రచిస్తున్నారు కావున తప్పకుండా మనం కూడా కొత్త ప్రపంచంలోనే ఉండాలి. అందరూ ఒక్క తండ్రి పిల్లలే. అందరి ధర్మాలు, అందరి నివాస స్థానాలు, రావడము-వెళ్ళడము అన్నీ రకరకాలుగా ఉన్నాయి. ఏ విధంగా మూలవతనంలోకి వెళ్ళి ఉంటారో, ఇది కూడా బుద్ధిలో ఉంది. మూలవతనంలో వంశవృక్షము ఉంది. సూక్ష్మవతనంలో వంశవృక్షాన్ని చూపించలేరు. అక్కడ ఏవైతే చూపిస్తారో, అవన్నీ సాక్షాత్కారాల విషయాలు. ఇవన్నీ డ్రామాలో నిశ్చయించబడి ఉన్నాయి. మళ్ళీ సూక్ష్మవతనంలోకి కూడా వెళ్తారు. అక్కడ మూవీ నడుస్తుంది. ఆ మధ్య మూగసైగల డ్రామాలను కూడా తయారుచేసారు. ఆ తర్వాత టాకీ (మాటల) తో కూడినవి తయారయ్యాయి. సైలెన్స్ తో డ్రామా తయారవ్వదు. మనం సైలెన్స్ లో ఎలా ఉంటాము అనేది పిల్లలకు తెలుసు. ఏ విధంగా అక్కడ ఆత్మల వంశవృక్షము ఉందో, అలాగే ఇక్కడ మనుష్యులది ఉంది. కావున ఇటువంటి విషయాలను బుద్ధిలో ఉంచుకొని మీరు భాషణ చేయవచ్చు. అయినా కానీ చదువులో సమయం పడుతుంది. ఇది కూడా అర్థం చేసుకోగలరు కానీ ధారణ మరియు సంతోషం కలగడానికి స్మృతి యాత్ర ఎక్కడ ఉంది. ఇప్పుడు మీరు యథార్థ రీతిలో యోగాన్ని నేర్చుకుంటున్నారు, పిల్లలకు అర్థం చేయించడం జరిగింది - అందరినీ సోదరునిగా చూడండి. ఇది ఆత్మ యొక్క సింహాసనము అందుకే భగీరథుడైన తండ్రి సింహాసనం కూడా ప్రసిద్ధమైనది. ఎవరికైనా అర్థం చేయించేటప్పుడు కూడా - నేను సోదరునికి అర్థం చేయిస్తున్నాను అని భావించండి. ఇదే దృష్టి ఉండాలి, ఇందులోనే చాలా కష్టము ఉంది. కష్టపడడం ద్వారానే ఉన్నత పదవి లభిస్తుంది. తండ్రి కూడా ఇదే విధంగా చూస్తారు, తండ్రి దృష్టి భృకుటి మధ్యలోకి వెళ్తుంది. ఆత్మ చిన్నని బిందువు. వినేది కూడా ఆత్మయే. మీరు తండ్రిని కూడా భృకుటి మధ్యలోనే చూస్తారు. బాబా కూడా ఇక్కడే ఉన్నారు, అలాగే సోదరుడు (బ్రహ్మ ఆత్మ) కూడా ఇక్కడే ఉన్నారు. ఈ విధంగా బుద్ధిలో ఉన్నట్లయితే జ్ఞానసాగరుని పిల్లలైన మీరు కూడా జ్ఞానసాగరుని వలె అవుతారు. మీకైతే ఇది చాలా సహజము. గృహస్థ వ్యవహారంలో ఉండేవారికి ఈ అవస్థ కాస్త కష్టంగా ఉంటుంది. వారు విని ఇంటికి వెళ్ళిపోతారు. అక్కడి వాతావరణమే వేరు. ఇక్కడ సహజంగా ఉంటుంది. బాబా సహజమైన యుక్తిని తెలియజేస్తారు - స్వయాన్ని ఆత్మగా భావించండి, తండ్రిని స్మృతి చేయండి. వీరు కూడా సోదరుడే అన్న ఈ దృష్టి ద్వారా కర్మబంధనాల నుండి అతీతంగా అయిపోతారు, శరీరాన్ని కూడా మర్చిపోతారు, కేవలం తండ్రి మాత్రమే గుర్తుంటారు. ఇందులో కష్టపడుతూ ఉన్నప్పుడే పాస్ విత్ ఆనర్ గా అవుతారు. ఇటువంటి అవస్థ కలవారు ఎవరో అరుదుగా ఉంటారు. విశ్వాధిపతులుగా కూడా వారే అవుతారు. 8 రత్నాల మాల ఉంది కదా. కావున పురుషార్థం చేయాలి.

ఉన్నత పదవిని పొందేవారు ఎలాగైనా సరే తప్పకుండా పురుషార్థం చేస్తూ ఉంటారు. ఇందులో ఇంకే విషయాలూ వెలువడవు. సోదర దృష్టి, స్నేహము మరియు సంబంధము ఉంటాయి. ఆ దృష్టి స్థిరమైపోతుంది అందుకే - మీకు చాలా గుహ్యాతి-గుహ్యమైన విషయాలను వినిపిస్తాను అని తండ్రి అంటారు. ఇందులో అభ్యాసం చేయడమనేది శ్రమతో కూడుకున్న విషయము. ఇక్కడ కూర్చున్నాకానీ స్వయాన్ని ఆత్మగా భావించండి. ఆత్మయే వింటుంది. అలా వినేటువంటి ఆత్మను మీరు చూస్తారు. ఆత్మ నిర్లేపి అని మనుష్యులు అంటారు. మరి శరీరము ఏమైనా వింటుందా? అది రాంగ్. తండ్రి మీకు గుహ్యాతి-గుహ్యమైన విషయాలను వినిపిస్తారు. పిల్లలైతే కృషి చేయాల్సి ఉంటుంది. ఎవరైతే కల్పక్రితము తయారయ్యారో, వారు తప్పకుండా కృషి చేస్తారు. వారు తమ అనుభవాన్ని కూడా వినిపిస్తారు - ఈ విధంగా నేను వింటాను-వినిపిస్తాను, అలవాటైపోయింది. మన్మనాభవ - ఈ విధంగా ఆత్మకే వినిపిస్తారు. మళ్ళీ వారు వేరేవారికి, ఇంకొకరు ఇంకొకరికి ఈ విధంగా చెప్తారు - మన్మనాభవ అనగా తండ్రిని స్మృతి చేయండి. ఇది గుప్తమైన శ్రమ. చదువును కూడా ఏకాంతములో చెట్టు కిందకు వెళ్ళి చదువుకుంటారు, అది స్థూలమైన విషయము. ఇదైతే ప్రాక్టీస్ చేయవలసిన విషయము. రోజురోజుకు మీ ఈ ప్రాక్టీస్ పెరుగుతూ ఉంటుంది. మీరు కొత్త-కొత్త విషయాలను వింటారు కదా. మీరు ఇప్పుడు ఏదైతే వింటారో, అది మళ్ళీ కొత్త-కొత్తవారు వచ్చి వింటారు. కొందరేమో - మేము ఆలస్యంగా వచ్చాము అని అంటారు. అరే, మీరైతే ఇంకా ఫస్ట్ క్లాస్ గుహ్యాతి-గుహ్యమైన విషయాలను వింటారు, పురుషార్థం చేయగానే ఉన్నత పదవి లభిస్తుంది. అది ఇంకా మంచిది. మాయ అయితే చివరివరకూ వదలదు. మీరు విజయం పొందేంత వరకు మాయ యుద్ధము నడుస్తూనే ఉంటుంది. ఆ తర్వాత మీరు సునాయాసంగా వెళ్ళిపోతారు. ఎవరు ఎంతగా స్మృతి చేస్తారో, అంతగా - మేము తండ్రి వద్దకు వెళ్తున్నాము, శరీరాన్ని వదిలేస్తాము అని భావిస్తారు. బాబా చూసారు - బ్రహ్మములో లీనమయ్యే లక్ష్యమును పెట్టుకునేవారు ఎప్పుడైతే శరీరాన్ని వదులుతారో, అప్పుడు నిశ్శబ్దత ఏర్పడుతుంది. అది తండ్రి కూడా చూసారు. అంతేకానీ మోక్షాన్ని ఎవరూ పొందరు, అలాగే తిరిగి వెళ్ళరు కూడా. నాటకంలో పాత్రధారులందరూ కావాలి కదా. చివరిలో అందరూ వచ్చేస్తారు. ఎప్పుడైతే ఒక్కరు కూడా మిగిలి ఉండరో, అప్పుడు తిరిగి వెళ్తారు. మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, వారందరూ వెళ్ళిపోతారు. ఇంకా కొద్దిమందే మిగులుతారు. మేము అందరినీ సాగనంపాము అని అంటారు. ఈ సమయంలో సత్యయుగ స్థాపన జరుగుతుంది. ఎన్ని కోట్ల మంది మనుష్యులు ఉన్నారు. అందరినీ మనం సాగనంపి మన రాజధానిలోకి వెళ్ళిపోతాము. వారు ఎక్కువలో ఎక్కువ 40-50 మందిని సాగనంపుతారు. మీరు ఎంతమందిని సాగనంపుతారు. ఆత్మలందరూ దోమల వలె శాంతిధామానికి వెళ్ళిపోతారు. మిమ్మల్ని తమతో పాటు తీసుకువెళ్ళేందుకు మరియు అందరినీ పంపించేందుకు వారు వచ్చారు. మీ విషయాలు అద్భుతమైనవి. ఇన్ని కోట్లాది మంది మనుష్యులు వెళ్తారు, వారందరినీ సాగనంపుతారు. అందరూ తిరిగి మూలవతనంలోకి వెళ్ళిపోతారు. మీ బుద్ధియే ఈ విధంగా పనిచేస్తుంది. నెమ్మది-నెమ్మదిగా వృక్షం పెరుగుతుంది. విష్ణుమాల రుద్రమాలగా అవుతుంది. రుద్రమాల విష్ణుమాలగా ఎలా అవుతుంది అన్నది మీ బుద్ధిలో ఉంది. మీలో కూడా విశాలబుద్ధి కలవారెవరైతే ఉన్నారో, వారే ఈ విషయాన్ని అర్థం చేసుకోగలరు. స్మృతి చేయడానికి తండ్రి అనేక రకాలుగా అర్థం చేయిస్తూ ఉంటారు. మనం రుద్రమాలలోకి వెళ్ళి మళ్ళీ విష్ణుమాలలోకి వస్తాము. తర్వాత నంబరువారుగా వస్తూ ఉంటారు. ఎంత పెద్ద రుద్రమాల తయారవుతుంది. ఈ జ్ఞానం గురించి ఎవ్వరికీ తెలియదు. మొదటి నుండి ఈ జ్ఞానం గురించి ఎవ్వరికీ తెలియదు. సంగమయుగ బ్రాహ్మణులైన మీకే తెలుసు. ఈ సంగమయుగాన్ని స్మృతి చేసినట్లయితే మొత్తం జ్ఞానమంతా బుద్ధిలోకి వస్తుంది.

మీరు లైట్ హౌస్లు, అందరినీ గమ్యానికి చేర్చేవారు. మీరు ఎంత మంచి లైట్ హౌస్ గా అవుతారు. మీకు వర్ణించని విషయమంటూ ఏదీ లేదు. మీరు సర్జన్లు కూడా, వ్యాపారస్తులు కూడా, అలాగే చాకలివారు కూడా. అన్ని విశేషతలు మీలోకి వచ్చేస్తాయి. మీ మహిమ కూడా జరుగుతుంది, కానీ నంబరువారు, పురుషార్థం అనుసారంగా జరుగుతుంది. ఏ విధమైన కర్తవ్యాలను చేస్తారో, ఆయా విధంగా గాయనము జరుగుతుంది. తండ్రి ఏ డైరెక్షన్ అయితే ఇస్తారో, దాని గురించి ఆలోచించడము, సెమినార్ చేయడము పిల్లలైన మీ పని. బాబా ఏమీ వద్దనరు. అచ్ఛా, ఎక్కువ వినిపించడం వలన లాభమేముంది. తండ్రి అంటారు - మన్మనాభవ. బాబా మీకు ఎంతటి శక్తివంతమైన ఆహారాన్ని తినిపిస్తారు. అచ్ఛా.

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా ఏమని నషా ఉండాలంటే - సంగమయుగ బ్రాహ్మణులమైన మనము దేవతల కన్నా ఉన్నతమైనవారము ఎందుకంటే ఇప్పుడు మనం ఈశ్వరీయ సంతానము, మనం మాస్టర్ జ్ఞానసాగరులము. ఈ సమయంలో మనలో అన్ని విశేషతలు నిండుతున్నాయి.

2. తండ్రి ఏదైతే అర్థం చేయిస్తారో, అదే బుద్ధిలో ఉంచుకోవాలి, మిగిలినవి ఏవైనా వింటూ వినకండి, చూస్తూ చూడకండి. చెడును వినకండి, చెడును చూడకండి...

వరదానము:- ఈశ్వరీయ సేవ ద్వారా వెరైటీ ఫలమును ప్రాప్తి చేసుకునే అధికారీ ఆత్మా భవ

''సేవ చేస్తే ప్రతిఫలము లభిస్తుంది'' అని అంటూ ఉంటారు. ఈశ్వరీయ జ్ఞానాన్ని ఇవ్వటమే ఈశ్వరీయ సేవ, ఎవరైతే ఈ సేవ చేస్తారో, వారికి అతీంద్రియ సుఖము, శక్తులు, సంతోషము యొక్క వెరైటీ ఫలం లభిస్తుంది. బ్రాహ్మణులైన మీరే దీనికి అధికారులు ఎందుకంటే మీ పనే ఈశ్వరీయ చదువును చదవటము మరియు చదివించటము, తద్వారా మీరు ఈశ్వరునికి చెందినవారిగా అవుతారు. కావున, ఇటువంటి ఈశ్వరీయ సేవను చెయ్యటం ద్వారా ఈశ్వరీయ ఫలానికి అధికారులుగా అయ్యాము అన్న ఈ నషాలోనే ఉండండి.

స్లోగన్:- తండ్రితో పాటు ఉంటూ కర్మలు చేసినట్లయితే డబుల్ లైట్ గా ఉంటారు.